17వ సూర్య వసంతంలోకి
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం | 17 ఫిబ్రవరి 2024 | పేజీలు : 11

# డిపిఆర్ఓగా బాధ్యతలు చేపట్టిన ఎ.చెన్నమ్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి16): వికారాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి(డిపిఆర్ఓ)గా శుక్రవారం ఎ.చెన్నమ్మ బాధ్యతలు చేపట్టారు.వికారాబాద్ డిపిఆర్ఓ విధులు నిర్వహించిన మహమ్మద్ ఆరిఫోద్దిన్ గద్వాల్ డిపిఆర్ఓగా బదిలీ అయ్యారు. గద్వాల్ డిపిఆర్ఓగా పనిచేసిన చెన్నమ్మ బదిలీపై వికారాబాద్‌కు వచ్చారు. బాధ్యతలు చేపట్టే క్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌లను వారి వారి చాంబర్లలో డిపిఆర్ఓ మర్యాదపూర్వకంగా కలిశారు.


కలెక్టర్ నారాయణ రెడ్డికి బోకే అందజేస్తున్న డిపిఆర్ఓ చెన్నమ్మ.



## ఘనంగా చెన్నకేశవస్వామి కళ్యాణోత్సవం



మాడ్గుల, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 16): మాడ్గుల మండలకేంద్రంలో శుక్రవారం రథసప్తమిని పురస్కరించుకొని చెన్నకేశవస్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నదాత సూధిని శరత్ రెడ్డి, మాడ్గుల మాజీ సర్పంచ్ , మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ యజమాని శ్రావణ్ రెడ్డి, బాలవర్ధన్ లతో పాటు స్థానిక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణం జరిపించి స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దార రాములు, ఏనుక లక్ష్మణ్, చంద్రశేఖర్, చిక్కుడు మధు, శివ, జంగయ్య, మహెష్, యాదగిరి, కృూఎష్ణయ్య, చెన్నయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన వనం..

### -సీఎం రేవంత్‌రెడ్డి సమాక్షంలో కారు దిగి హస్తం గూటికి

### -కాంగ్రెస్‌తోనే తన రాజకీయ భవిష్యత్ -వనం లక్ష్మికాంత్‌రెడ్డి..



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 16) ః బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం మాజీ యూత్ అధ్యక్షుడు వనం లక్ష్మికాంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడి శుక్రవారం గాంధీ భవన్‌లో జడ్పీచైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డి, మాజీ మంత్రి, పట్నం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షి, ప్రముఖుల సమాక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా లక్ష్మికాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల నియోజకర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన పార్టీలో తగిన గుర్తింపు లేన్నందున బీఆర్ఎస్ పార్టీని వీడినట్లు చెప్పారు. తన రాజకీయ భవిష్యత్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని భావించి కాంగ్రెస్‌లో చేరినట్లు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను పేదలకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

### చేవెళ్ల లక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయంలో సప్తవాహన సేవలు

### సూర్యప్రభ, హంస, సింహ, శేష, గజ, హన్మంత గరుడ వాహనాలపై దర్శనం



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 16) ః రథసప్తమి సందర్భంగా శుక్రవారం చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయంలో సప్త వాహన సేవలు కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం నుంచి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి వారు సూర్యప్రభ, హంస, సింహ, శేష, గజ, హన్మంత గరుడ వాహనాలపై భక్తులకు దర్శనించారు. సప్త సేవలో పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. గోవింద నామస్మరణతో దేవాలయం మార్మోగింది. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తలు శ్రీకాంత్, శ్రీపాద్, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్లను మర్యాదపూర్వకంగా కలిసిన మైలారం ప్రదీప్‌కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 16) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి గండిపేట్ మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, నార్సింగి మున్సిపల్ నూతన కమిషనర్ ప్రవీణ్‌రెడ్డిలు చొరవ చూపాలని మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లు స్థానిక సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రజలు తమకు ఎలాంటి సమస్యలు ఉన్నా తహశీల్దార్, కమిషనర్‌లను కలువాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్, బీ.రాము, డి.శివ, బీ.నరేందర్, బీ.అభిలాష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికులకు మద్దతుగా నిలిచిన సీపీఐ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 16) : భారత్ కార్మిక సంఘాల గ్రామీణ బంద్‌కు మద్దతుగా గండిపేట్ మండలం నార్సింగిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి రాష్ట్ర కంట్రోల్ కమిషన్ నెంబర్ పుస్తకాల నర్సింగ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికులకు రైతులకు అన్యాయం చేస్తున్న సందర్భంలో భారతదేశమంతా గ్రామీణ భారత్ బంద్ నిర్వహించామన్నారు. అందులో భాగంగానే గండిపేట్ మండలం కార్యక్రమాన్ని నిర్వహించి అంబేద్కర్‌కు వినతిపత్రాన్ని అందజేశామన్నారు. రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ఈ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్.మల్లేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ నాయకులు ఎం.శంకరయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఎం.బాబురావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి పి.స్వామి, ఏఎఫ్ జిల్లా కార్యదర్శి సీఎం కిషోర్ , లారీ యూనియన్ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, జిల్లా ఆఫీస్ కార్యదర్శి నారాయణ, ఆటో యూనియన్ భిక్షపతి, మల్లేష్, నరేష్, రమేష్, నర్సింలు, శేషు, శ్రీకాంత్, ఎల్లప్ప, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో బాల శంకర్‌కు ఘన సన్మానం



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 16) : మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన బాల శంకర్‌ను గురువారం ఎంపీవో తేజ్‌సింగ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకు అభినందనలు తెలిపారు. శాలువ కప్పి సన్మానించారు. ఎంపీడీవోను సన్మానించిన వారిలో పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, నర్సింహ, వెంకటేష్, నాగప్ప, ఫరాన్, శివ, అనిల్, శ్రీనివాస్, శోభారాణి, సిగ్ధ, మాధవి, నాగమణి, రాజ్యలక్ష్మి, సుభద్ర, శిరీష, సువర్ణ తదితరులు ఉన్నారు.

## తహశీల్ధార్ విజయలక్ష్మిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి16): మహేశ్వరం మండల నుతన తహశీల్దార్ విజయలక్ష్మిని గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సమీర్, మహేశ్వరం మండల మాజీ వైస్ ఎంపీపీ మునగపటి సప్న నవీన్ ,మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, మహమ్మద్ గయాసుద్దీన్, మహేందర్,.సంతోష్.బన్సీలల్‌లు సన్మానించారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : ఛైర్మన్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 16): ప్రజల సమస్యల పరిష్కారినికి నిరంతరం కృషి చేస్తామని ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల రెండవ వార్డులో10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబోజీ శ్రీకాంత్ యాదవ్, కటికపల్లి చేన్నయ్యగౌడ్, రమేష్, లక్ష్మయ్య, నర్సింహ్మా, దశరథ, కిషన్, బాబు,శ్రీశైలం,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బానావత్ చందు చారిటబుల్ ట్రస్టు సేవలు హర్షణీయం

### మండల గిరిజన సంఘం నాయకులు శ్రీరామ్ నాయక్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 16) : మండల పరిదిలోని గడ్డమీదితాండా గ్రామ పంచాయతీ ఆర్లకుంటతాండాకు చెందిన డాక్టర్ భీమ్‌లాల్ తన తండ్రి కీర్తి శేషులు బానావత్ చంద్రు నాయక్ పేరున స్థాపించి బానావత్ చందు చారిటబుల్ ట్రస్టు ద్వార చేస్తున్న సేవలు అభినందనీయమని మండల గిరిజన సంఘం నాయకులు బానావత్ శ్రీరామ్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. గడ్డమీదతాండా గ్రమ పంచాయతీతో పాటు ఆర్లకుంటతాండాకు చెందిన ప్రజలకు తన ట్రస్టు ద్వార పుట్టబోయే ఆడ పిల్లకు 3వేల రూపాయలు, పదవ తరగతిలో 9.5 మార్కులు సాదించిన విధ్యార్థి, విద్యార్థినీలకు 3వేల రూపాయలు, తాండాలో వివాహం చేసుకునే నూతన వదువుకి 50 కేజీల బియ్యం బస్తాలు, గ్రామ పంచాయతీ నుండి రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గోనే వారికి 5వేల రూపాయలు, గ్రామ పంచాయతీలో నివసించే ప్రజలకు 5రూపాయలకే 15లీటర్ల ఫిల్టర్ వాటర్, గ్రామ పంచాయతీలో మృతి చెందిన బాదిత కుటుంబాలకు 3వేల రూపాయలు ఆర్ధికంగా అందజేయడం జరుగుతుందని ట్రస్టు చైర్మెన్ డాక్టర్ భీమ్‌లాల్ నాయక్ తెలియజేసినట్లు శ్రీరామ్‌నాయక్ తెలిపారు. ఆర్లకుంట తాండాలో ప్రభుత్వ ఉద్యోగాలు సాదించాన పలువురి యువకులను శుక్రవారం ట్రస్టు ఆద్వర్యంలో చైర్మెన్ భీమ్‌లాల్ ఘనంగా సన్మానించినట్లు శ్రీరామ్ నాయక్ తెలిపారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 16) : వికారాబాద్ జిల్లా జెడ్పీ చైర్మెన్ సునిత మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీఎస్ కుమార్ తదితరులు

# కుల గణనతో తెలంగాణలోని అన్ని వర్గాలకు సమ న్యాయం

- మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన వజ్రేష్ యాదవ్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(ఫిబ్రవరి,16): తెలంగాణలోని అన్నివర్గాలకు సమ న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ మల్కాజిగిరి ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు తెలంగాణ శాసన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అధ్వర్యంలో తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైన నిర్ణయమన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానం మేరకు నేడు శాసన సభలో బిల్లు పాస్ చేయడంతో కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు సంపూర్ణ నమ్మకం పెరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారిని అసెంబ్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# చెరువుల సంరక్షణ అభివృద్ధిపై న్యాయ పరిశీలకుల పర్యటన





మేడిపల్లి మేజర్ న్యూస్ ఫ్రిబ్రవరి 16 : పీర్జాదిగూడా కార్పొరేషన్ పరిధిలోలోని చెరువుల సంరక్షణ పై అభివృద్ధి పరిశీలనకు డిప్యూటీ సోలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో న్యాయ నిపుణుల కమిటీ పర్యటించింది. రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాల మేరకు డిప్యూటీ పోలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా గాడి ప్రవీణ్, ప్రభుత్వ ప్లీడర్ (రెవెన్యూ) టి. శ్రీకాంత్ రెడ్డిల నేతృత్వంలో పలువురు సభ్యులతో కూడిన బృందం శుక్రవారం పీర్జాదిగూడ పెద్ద చెరువు (మినీ ట్యాంక్ బండ్)ను పరిశీలించింది. నిపుణుల బృందానికి నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావులు చెరువు అభివృద్ధి, వెచ్చించిన నిధుల వివరాలను క్షుణ్ణంగా వివరించారు. పెద్ద చెరువు మొదటి దశ హెచ్ఎండీఏ నిధులు రూ.13.5 కోట్లు వెచ్చించి చెరువు కట్టను (మినీ ట్యాంక్ బండ్గా) పటిష్ట పరిచినట్లు, పరిసరాలలో అహ్లాదం పెంపు కోసం రకరకాల పూల మొక్కలతో సుందరమైన ఉద్యానం ఏర్పాటు చేసినట్లు, పచ్చిక బయళ్ళు, స్వాగత తోరణం. పిల్లలు ఆడుకునేందుకు అనువైన ఆట స్థలం తదితర ఏర్పాట్లు చేసి నగరవాసులకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. రెండవ దశలో చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుతో పాటు చెరువు సంరక్షణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేశామని బృందానికి వివరించారు. పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట నగరాలను వరద ముంపు నుంచి తప్పించేందుకు ఎస్ఎన్డీపీ ద్వారా రూ.110 కోట్ల భారీ వ్యయంతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ లైన్ల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని వారు వివరించారు. ఈ పనులు పూర్తయి చెరువును శుద్ధి చేసి శుద్ధ జలాలతో నింపాలని నిర్ణయించినట్లు తెలియపరిచారు. ఈ సం సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ చెరువుల అభివృద్ధి, సంరక్షణతో పాటు అన్యాక్రాంతం కాకుండా ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ హద్దులు ఏర్పాటు. ఆక్రమణలు, కబ్జాలపై తీసుకోవా ల్సిన చర్యలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని నివేదికలో పొందుపరుస్తామని తెలిపారు. పీర్జాదిగూడ పెద్ద చెరువు అభివృద్ధి పై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఈ పరిశీలనలో మేడిపల్లి మండల తహసీల్దార్ హసీన, ఎస్ఎన్డీపీ ఎస్ఇ ఆనంద్, డీఇ పవన్. ఇరిగేషన్ డీఇఇ ఉషారాణి, ఏఇ పరమేష్, స్థానిక నాయకుడు అలువాల దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఫోటోగ్రఫీలో దేవేందర్ ప్రసాద్‌కు

# జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి

- 50 మార్కులకు 43 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిన దేవేందర్ ప్రసాద్




మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16) :జాతీయ స్థాయి పోలీస్ ఫోటోగ్రఫీ విభాగంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో ఈ నెల 14న నిర్వహించిన పోలీస్ ఫోటోగ్రఫీ పోటీల్లో మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్ గ్రామానికి చెందిన ఎం.దేవేందర్ ప్రసాద్ 50 మార్కులకు గాను 43 మార్కులు సాధించి జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి పొందాడు. గిర్మాపూర్ గ్రామానికి చెందిన ఎం.దేవేందర్ ప్రసాద్ పోలీస్ డిపార్ట్ మెంట్ లోని సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ డిపార్ట్మెంట్ కు అవసరమయ్యే ఫోటోలు తీసేవారు. కాగా ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఈ నెల 14న 67వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని జేపీఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో పోలీసులకు నేర పరిశోధనలోని పలు విభాగాల్లో వివిధ రకాల పోటీలు నిర్వహించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 24 టీంలలో 46మంది పాల్గొని నేర పరిశోధనకు సహకరించే విధంగా తీసిన ఫోటోలకు తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొన్న ఎం.దేవేందర్ ప్రసాద్ జాతీయస్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచి శుక్రవారం లక్నోలో మెడల్‌తో పాటు అవార్డును అందుకున్నారు.



మెడల్‌తో, అవార్డును అందుకున్న ఎం.దేవేందర్ ప్రసాద్

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న

# జెడ్పి చైర్పర్సన్ సునీత రెడ్డి

- బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు



సునీత రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇస్తున్న నాయకులు.

కోటపల్లి,మేజర్న్యూస్(ఫిబ్రవరి 16):పార్లమెంటు ఎన్నికలవేళ తెలంగాణ కాంగ్రెస్ లో జోష్ పెరిగింది. మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఆయన సతీమణి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమారుడు రినీష్ రెడ్డి లు గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, జిన్నారం ఎంపీటీసీ బందయ్య, గ్రామ అధ్యక్షులు వీరేశం లు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో చేరారు. వీటితోపాటు లింగారెడ్డి,నర్సింలు, సాయిలు,మోహనా చారి,మహేందర్, రమేష్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# శివ మాలధారణ ధరించిన భక్తులు



మాలధారణ ధరించిన భక్తులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16)ఃమహాశివరాత్రి పురస్కరించుకుని భక్తులు భారీగా శివమాలదారణను స్వీకరిస్తున్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం బండవేల్కిచర్ల గ్రామ పరిధిలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివ మాలదారణను స్వీకరించారు. మహాశివరాత్రి వరకు ఇట్టి మాలధారణ నిర్వహించి మహాశివరాత్రి పర్వదినాన ఇరుముడులతో శ్రీశైలం బయలుదేరి వెళ్లడం జరుగుతుంది.

# శివ నామస్మరణతో మార్మోగిన అయ్యప్ప దేవాలయం

- ఘనంగా మహపడి పూజ కార్యక్రమం



మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16)ఃకుల్కచర్ల మండల కేంద్రం శివ నామస్మరణతో మార్మోగింది. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో అయ్యప్ప కొండపై ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద గురుస్వాములు చెన్నయ్య, కృష్ణయ్య, ఆధ్వర్యంలో చేసిన శివ స్వాముల పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మహా పడిపూజ మహోత్సవాన్ని వంశీ కార్తీక్ గురుస్వామి ముందుండి జరిపించారు. ఉదయం గణపతి హోమం,నవగ్రహ పూజలు నిర్వహించారు. అనంతరం శివస్వామికి విగ్రహానికి పంచామృతంతో అభిషేకం చేశారు. అనంతరం జరిగిన పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. పూజా కార్యక్రమంలో గురుస్వాములు, శివ స్వాములు పాడిన శివయ్య గీతాలతో కుల్కచర్ల మారుమోగింది. ఈ పడిపూజకు అయ్యప్పస్వామి భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు భరత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, జిల్లా యువ నాయకులు స్వామి, అయ్యప్ప సేవ సమితి మండల అధ్యక్షుడు పట్లోల వెంకట్రామిరెడ్డి, ఈశ్వరయ్య, మండల నాయకులు రాజు, మలే కృష్ణయ్య, జోగు వెంకటయ్య, రాఘవేందర్ గౌడ్, వివిధ గ్రామాల శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాలు మున్సిపాలిటీలో 35.17 కోట్ల రూపాయల బడ్జెట్‌కు ఆమోదం



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16):తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ పనులకు కేటాయించిన రూ. 35.17 బడ్జెట్ కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ వార్డు కార్యాలయంలో చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. మొత్తం మున్సిపల్ ఆదాయం రూ. 28.87 కోట్లు కాగా, వివిధ వివిధ గ్రాంటుల ద్వారా ఆదాయం రూ. 4 కోట్ల 80 లక్షలు, హరిత బడ్జెట్ రూ. 2 కోట్ల 88 లక్షలుగా వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన కాలనీలలో మౌలిక వసతుల కృాషి చేస్తామన్నారు. 1/3 వంతు నిధులను పురపాలక సంఘంలో విలీనమైన ప్రాంతాలు, అభివృాద్ధి చెందని ప్రాంతాలు, బలహీన, మైనార్టీ ప్రజల అభివృాద్ధికి, మురికి వాడ అభివృాద్ధికి కేటాయింపులు చేశామన్నారు. తొర్రూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణం, హెచ్ ఎం డి ఏ ఫండ్ ఖర్చు వివరాలు, సీ ఎస్ ఆర్ ఫండ్ ద్వారా రోడ్ల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో అభివృాద్ధికి ప్రత్యేక నిధి పెద్ద వార్డులలో మౌలిక వసతుల కల్పనకు కృాషి, హరిత హారం, ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమలు వంటి అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ హరిత ధన్ రాజ్ గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికే ఐలయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, అకౌంటెంట్ ఉషా కుమారి, సానిటరీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వీగిన పట్నం మున్సిపల్ అవిశ్వాసం





ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): ఇబ్రహీంపట్నం మున్సిపల్ అవిశ్వాసం వీగిపోయినట్లు ఆర్డిఓ అనంతరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో ఆయన హాజరై మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేయాలని గతంలో బీఆర్ఎస్, బీజెపి కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఫిబ్రవరి 16న అవిశ్వాసం తీర్మానం పెట్టాలని నోటీసులు జారీ చేయడంతో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవిశ్వాస తీర్మానం ఉదయం 11గంటలకు ఏర్పాటు చేయగా, ఉదయం 11:30 వరకు కౌన్సిలర్లు ఎవరు హాజరు కాలేదని అన్నారు. తిరిగి 12 గంటలకు అవిశ్వాసం ఏర్పాటుచేసిన మధ్యాహ్నం 12:30 వరకు కౌన్సిలర్లు ఎవరు హాజరు కాలేదని తెలిపారు. అవిశ్వాసం తీర్మానానికి 2/3 వంతు మెజార్టీ కౌన్సిలర్లు హాజరు కాకపోవడం వలన మున్సిపల్ అవిశ్వాసం వీగిపోయినట్లుగా పేర్కొన్నారు. వీగిపోయిన అవిశ్వాసం తీర్మాన నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్ పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రైవేటికరణకు వ్యతిరేకంగా ఉద్యోగుల నిరసన



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి16):పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ ప్రవేటికరణకు వ్యతిరేకంగా మామిడిపల్లి విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద విద్యుత్ ఉద్యోగులు నిరసన తెలిపారు. స్వయంకృత్ కిసాన్ మోర్చా,సెంట్రల్ ట్రేడ్ యూనియన్ తలపెట్టిన మహా ధర్నాకు మద్దతుగా శుక్రవారం మామిడిపల్లి సబ్ డివిజన్, మామిడిపల్లి ఏడి సబ్ డివిజన్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో విద్యుత్ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రైవేటీకరణ చేసి విద్యుత్ ఉద్యోగులకు ఇబ్బంది కలిగిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రైవేటీకరణ పై మరో మారు కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్ అధ్యక్షులు నూకం రమేష్ కుమార్,ఎర్ర మేకుల శ్రీనివాస్, ప్రభుదాస్, నందిగామ శ్రవణ్ కుమార్, కార్మికులు వలి,కళ్లెం రవికాంత్ రెడ్డి, విజయ్ కుమార్, అంజలి తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

# కార్మిక కర్షకుల నడ్డివిరిస్తున్న మోడీ ప్రభుత్వం

**- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రాంచందర్ - గ్రామీణ బందులో పాల్గొన్న కార్మిక సంఘాలుదేశవ్యాప్తంగా కార్మిక, కర్షక**



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్టులను తెచ్చి కార్మిక, కర్షకుల నడ్డి విరుస్తున్నారని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దుబ్బాక రాంచందర్ విమర్శించారు. గ్రామీణ బంద్ లో భాగంగా శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున బంద్ నిర్వహించడంతో దుకాణా దారులు స్వచ్ఛందంగా మూసివేసి బంద్ లో పాల్గొన్నారు. అనంతరం వందలాదిమంది కార్మిక కర్షకులతో ర్యాలీ తీసి రాస్తారోకో నిర్వహించారు. బంద్ సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాల్ రాజ్ ఆధ్వర్యంలో బంద్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ ...దేశవ్యాప్తంగా కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున గ్రామీణ బంద్ లో పాల్గొని జయప్రదం చేస్తున్నారని బంద్ యొక్క ముఖ్య ఉద్దేశం కేంద్రంలో నరేంద్ర మోడీ కార్పొరేట్ విధానాల్ని అవలంబిస్తూ కార్మికులని కర్షకులని నడ్డి విరిచే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దేశంలో గత సంవత్సరం 11 నెలల పాటు లక్షలాది మంది రైతులు దేశ రాజధాని ఢిల్లీని చుట్టుముట్టి నల్ల చట్టాల్ని వెనక్కి తీసుకోవాలని గడ్డకట్టే చలిలో ప్రాణాల సైతం లెక్కచేయకుండా 7 వందల మంది రైతులు ప్రాణాలు వదిలినప్పటికీ ఉద్యమాన్ని వెనుకకు తగ్గకుండా ప్రభుత్వం మెడలు వంచి నల్ల చట్టాలపై ప్రభుత్వం ద్వారా హామీ వచ్చే వరకు పోరాటం చేశారని అన్నారు. కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా గుత్తా పెట్టుబడిదారులకి కార్పొరేట్ శక్తులకి రైతాంగాన్ని తాకట్టు పెట్టే దాన్ని జీర్ణించుకోలేని రైతాంగం మరొకసారి లక్షలాదిమంది ఉవ్వెత్తున ఢిల్లీని చుట్టుముట్టారని రైతు డిమాండ్లను పరిష్కరించకుండా వారిపై నిరంకుశంగా దాడులు, నీటి ఫిరంగులు, బాష్ప వాయువులు ఉపయోగించడం సిగ్గుచేటన్నారు. కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేయటంతో పాటు గతంలో ఉన్న కార్మికులకి 56 చట్టాలని రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా నియమిస్తూ పని గంటల విధానాన్ని ఎనిమిది గంటల నుంచి 12 గంటలకు పెంచి నియంతృత్వ పద్ధతుల్లో కార్మికుల పొట్ట కొట్టే ప్రయత్నం మోడీ సర్కార్ చేస్తుందన్నారు. కార్మికులు తన హక్కుల కోసం సమ్మెలు చేయరాదని, హక్కులు ఉండరాదని అణిగిమనిగి ఉండాలని కార్పొరేట్ గుత్తపెత్తందారుల చేతుల్లో నలిగిపోయే విధంగా కార్మిక చట్టాల్ని దిగజార్చడం మోడీ ప్రభుత్వ దివాలా కోరుతనమని అన్నారు. కార్మికులకి నిత్యం వాడే పెట్రోల్, డీజిల్ ధరలు అందుబాటులో లేకుండా చేసి, వారి కష్టాన్ని నిలువున దోపిడీ చేయటం దుర్మార్గమన్నారు. పేదలందరికీ నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలు తగ్గించకుండా కాలయాపన చేయటం దేశాన్ని దివాలా తీయించే పద్ధతుల్లో అప్పుల కుప్పలుగా తయారు చేయటం హేయమైనా చర్య అని పేర్కొన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగాలైన రైల్వే, ఎల్ఐసి, విమానయాన, సంస్థలు గనులు, విశాఖ ఉక్కు లాంటి పరిశ్రమలు, నవరత్నాల కంపెనీలు వీటన్నింటిని ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పి చేతులు దులుపుకుందన్నారు. విలువైన ఖనిజ సంపదని అంబానీ, అదానీలకు అప్పజెప్పడంతో పాటు లక్షల కోట్ల రాయితీలు వారికిస్తూ ప్రజాధనం కొల్లగొట్టే పద్ధతుల్లో దేశంలో మోడీ పాలన ఉందన్నారు. వాటిని పక్కదారి పట్టించడం కోసం మతోన్మాద చర్యలకు పాల్పడుతూ మత రాజకీయాలను పేరుతో కుట్రపూరితమైన పద్ధతుల్లో మోడీ పాలన కొనసాగుతుందన్నారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అనేక ప్రజాసంఘాలు మోడీ పాలనను ఎండగడతూ దేశవ్యాప్తంగా కార్మిక కర్షక గ్రామీణ బంద్ కు పిలుపునిచ్చిందని, దాంట్లో భాగంగానే కందుకూరు మండలంలో పెద్ద ఎత్తున బందులో పాల్గొని జయప్రదం చేసిన కార్మిక,కర్షక, వ్యవసాయ కూలీలకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగళ్ల కుమార్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుడ్డేరపు శ్రీనివాస్, కెవిపిఎస్ మండల కార్యదర్శి ఆర్ చందు, సిఐటియు నాయకులు యు సాయిలు, నాయకులు అంకర్ల శ్రీనివాస్,ఎం.యాదయ్య,ఆర్.శేఖర్ జి.సత్తయ్య, కే.కుమార్ కె. శ్రీనివాస్ ఏ.కిషన్ జి.బాల్ రాజ్ గౌడ్ అంగన్వాడి, మధ్యాహ్న భోజన, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**-కార్మికులు, కర్షకుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం - చేవెళ్లలో కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ విజయవంతం**

చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 16) : కేంద్ర ప్రభుత్వం రైతాంగ, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఏఐటియూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే. రామస్వామి, సిఐటియూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డిజి నర్సింగ్‌రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మండిపడ్డారు. దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌లో భాగంగా శుక్రవారం ఏఐటియూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని బీజాపూర్ రహదారిపై నిరసన, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి పదేళ్లు గాడుస్తున్నా కార్మికులు, కర్షకుల బతకులు మారడం లేదని, రైతులు పండించిన పట్టలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ మతత విధానాలను ధిక్కరిస్తుందని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతిఏటా నిరుద్యోగ యువతకు 2 కోట్ల ఉద్యోగాల హామీని విస్మరించిందన్నారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్టస్థాయికి చేరిందని, శ్రామికుల నిజవేతనాలు 20శాతం తగ్గిపోయాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, సహజన వనరులను కార్పోరేట్ల పరం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కార్మిక చట్టాలను కాలరాస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర రైతుకూలీ సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, సిఐటియూ జిల్లా కార్యదర్శి అల్లి దేవేందర్, సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, మండల మహిళా అధ్యక్షులు వడ్ల మంజుల, నాయకులు సుదీర్, నరసింహ, సుధాకర్, రమేష్, లక్ష్మి, ఉమా, స్వప్న, కవిత, కల్పన, ప్రేమలేఖ, లలిత,సత్యనారాయణ, యాదమ్మ, సుగుణమ్మ, రమాదేవి, మల్లయ్య, బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమ్మె



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 16) కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల అవలంబించడం కారణంగా కార్మికవర్గం నష్టపోతుందని దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. శుక్రవారం తుక్కుగూడ మంఖాల పారిశ్రామిక వాడ ప్లాస్టిక్ పార్కులలో బైక్ ర్యాలీ నిర్వహించి సంపూర్ణ బంధు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల రవికుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఎన్‌డిఏ ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసం వారి ఆర్థిక లాభాల కోసం దేశ కార్మిక వర్గాన్ని పణంగా పెట్టిందన్నారు కార్మికవర్గంపై లేబర్ కోడు లను తీసుకొచ్చి పని గంటలను పెంచి నిజ వేతనాలను తగ్గించి చట్టబద్ధహక్కులు లేకుండా చేసి కార్పొరేట్లకు దోచిపెట్టిందన్నారు రైతాంగం కనీస మద్దతు ధర కావాలని పోరాటం చేస్తుంటే ముల్లకంచెలతో మేకులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు కార్మికులకు ఇవ్వాల్సిన 26వేల కనీస వేతనం అమలు చేయాలని గత పది సంవత్సరాలుగా పోరాడుతుంటే పెంచకుండా తగ్గించే కుట్ర చేస్తున్నారన్నారు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఉన్న ఉద్యోగాలను తొలగించారని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేస్తున్నారని అన్నారు తక్షణం కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తుక్కుగూడ అధ్యక్షులు డి పరమేష్ ,వెంకటేష్ ,కుమార్, కటికల శంకర్, జూరాల శ్రీశైలం, రాజు ,చెన్నయ్య, ఎలా రవి, అరుణ్, సాయి, యాట యాదయ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు సమస్యలపై అసెంబ్లీలో గళం ఎత్తిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### ఎమ్మెల్యే ప్రశ్నలకు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): తాండూరు ప్రాంతంలో నెలకొని ఉన్న వివిధ రకాల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శుక్రవారం నాడు జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో గళం ఎత్తరు. మొదటి సారి అసెంబ్లీలో కాలు పెట్టిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తనదైన శైలిలో వివిధ సమస్యలు సాధన గురించీ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. మొదటి సారైన ఎమ్మెల్యే మనోహర్ సమస్యలను క్లుప్తంగా మాట్లాడారు. తాండూరు ప్రాంతంలో పెద్ద ఎత్తున కంది పంటను సాగు చేస్తున్నారని రైతుల మేలు కోరి కంది బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఏళ్ల తరబడి నుండి రైతుల కల నెరవేరడం లేదని ఆయన అన్నారు. అలాగే నాపరతి రాయల్టీ, ముడి సుద్దకు రాయల్టీ చాలా ఎక్కువగా ఉంది అని వెంటనే తగ్గించాలని అన్నారు. పక్కనే కర్ణాటక రాష్ట్రంలో ఉన్నా మాదిరిగా ఇక్కడ కుడా అమలు చేయాలని కోరారు. గనులకు లీజు కుడా ఇవ్వడం లేదు అని ఆయన అన్నారు. గనులపై వేలాది మంది ఆధారపడి ఉపాధి పొందు తున్నారని ఆయన అన్నారు. అందుకు గాను ప్రభుత్వం వెంటనే ప్రత్యేక శ్రద్ద తీసుకొని సమస్యలను పరిష్కరించాలి అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలి

### ● జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి ● బదిలీపై వెళ్లిన పోలీస్ అధికారులను సన్మానించిన ఎస్పీ కోటిరెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి16):జిల్లాకు బదిలీపై వచ్చిన పోలీస్ అధికారులు తమ పిఎస్ పరిధిలోని అన్ని విషయాలను తెలుసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి సూచించారు.శుక్రవారం ఆయన జిల్ల పోలీస్ కార్యాలయంలోని సమావేశమందిరంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన జిల్లా నుంచి బదిలీపై వెళ్లిన డీఎస్పీలు,సీఐలను శాలువలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లాలో ఇటీవల బదిలీల సందర్భంగా బదిలీ అయినా డీఎస్పీలు,సీఐలు,ఎస్ఐలు వెంటనే తమ పోలీస్ స్టేషన్‌ల పరిధిలలోని ముఖ్యమైన సమాచారాన్ని, సున్నితమైన, అతి సున్నితమైన విషయాలను గురించి తెలుసుకోవాలన్నారు.రౌడీ షీటర్స్, సస్పెక్ట్, ట్రబుల్ మంగర్స్‌ల గురించి తెలుసుకుని శాంతిభద్రతలను ఎలాంటి విఘతం కలుగకుండా చూడాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలలో ఏదైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.అనంతరం ఆయన పోలీస్ అధికారులతో గత నెల నేరాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.పిఎస్‌లలో ఎలాంటి ఫైల్స్ పెండింగ్ లో పెట్టవద్దు, కేసుల ఆన్లైన్ అప్లోడ్ నందు ఎలాంటి నిర్లక్ష్యం చెయవద్దని పేర్కొన్నారు.రౌడీ షీటర్స్, సస్పెక్ట్‌లపైన దృష్టి పెట్టాలని తెలిపారు.రోడ్డు ప్రమాదల నివారణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండి ప్రజలలో అవగాహనలు కల్గించాలని ఆయన తెలిపారు.అదే విధంగా ఉద్యోగస్థులకు బదిలీలు సర్వసధారణం ఎక్కడికి వెళ్లిన ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పెట్టుకొని పని చేసి పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్,పరిగి డీఎస్పీ కరుణసాగర్ రెడ్డి,వికారాబాద్ డీఎస్పీగా పని చేస్తూ బదిలీపైన వెళ్తున్నా నర్సింహులు, తాండూర్ నుండి బదిలీపైన వెళ్తున్నా డీఎస్పీ శేఖర్ గౌడ్, తాండూర్ కి బదిలీపైన వచ్చిన డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి, జిల్లా సైబర్ సెక్యూరిటీ వింగ్ బదిలీపైన వెళ్తున్నా డీఎస్పీ హనుమంత్ రావు,ఏఆర్ డీఎస్పీ వీరేష్,సీఐలు,ఆర్ఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్లిన పోలీస్ అధికారులను సన్మానించిన ఎస్పీ కోటిరెడ్డి.

# తాండూరు డీఎస్పీగా బాల కృష్ణ రెడ్డి

### ● రిలీవ్ అయిన డీఎస్పీ శేఖర్ గౌడ్

తాండూరు మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 16): తాండూరు డీఎస్పీగా కె. బాల కృష్ణ రెడ్డి శుక్రవారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన డీఎస్పీ శేఖర్ గౌడ్ నుండి చార్జి తీసుకొని బాల కృష్ణ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. శేఖర్ గౌడ్ డీజీపీ ఆఫీస్‌కు అటాచ్డ్ కాగా హైదరాబాద్ నగర పరిధిలో వివిధ చోట్ల సైబర్ క్రైమ్‌తో పాటు వివిధ చోట్ల ఏసిపిగా పనిచేసిన బాల కృష్ణ రెడ్డి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలువురు కొత్త పాత డీఎస్పీ లకు శుభ కాంక్షలు చెప్పారు.



బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ బాల కృష్ణ రెడ్డి

# రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా అంబేడ్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16):
గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను అంబేడ్కర్ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ, రైతు సంఘం జిల్లా నాయకుడు జీ.సురేశ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలతో రైతులను నట్టేటా ముంచుతుందని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటికరణ చేయడం సమంజసం కాదన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర లభించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నార న్నారు. చారిత్రాత్మక రైతాంగ పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం 3 వ్యవసాయ చట్టాలను ఉపసంహరించు కుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకుంటుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్‌నాయక్, ఏ.రాములు, బాబ్యానాయక్, చందర్‌నాయక్, తులసిరామ్, పాండ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరణ చేయడం సరైంది కాదు



విలేకరులతో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.మహమూద్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరణ చేయడం సరైంది కాదని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.మహమూద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహీం, సీపీఐ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్ అన్నారు. దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ, విద్యుత్ చట్టాలను అమలు చేస్తామని హామీ ఇచ్చినా.. అమలు చేయకుండా డిమాండ్‌ల సాధన కోసం ఢిల్లీలో నిరసన తెలిపేందుకు వస్తున్న రైతులపై యుద్ధము ప్రకటించడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణను ఉపసంహరించు కోవాలన్నారు. ఉపాధిహామీని కొనసాగిస్తూ మున్సిపాలిటీ, పట్టణాలకు విస్తరింపజేయాలని 2021లో తెచ్చిన గెజిట్‌ను అమలు చేయాలన్నారు. అన్నీ వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు మూతుల రాజు, శ్యామ్‌సుందర్, జీ.లక్ష్మణ్, రాజు, ఏఐవైఎఫ్ నాయకులు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



# యాచారంలో గ్రామీణ్ బంద్ విజయవంతం

**- కార్మికులతో భారీ ర్యాలీ - అంబేద్కర్ చౌరస్తాలో నిరసన - మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలి -రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగారెడ్డి**



యాచారం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దేశవ్యాప్తంగా జరుగుతున్న బందు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మాల్. యాచారం. మేడిపల్లి. మంతన్ గౌరెల్లి. నానక్ నగర్. ధర్మాన గూడెం గ్రామాలలో బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలో కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి. అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగారెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రజలకు వ్యతిరేకంగా పరిపాలన చేసిన ప్రభుత్వాలను ప్రజలు ఓడించక తప్పదని ధర్నా కార్యక్రమంలో ఆయన విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలి. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలన్నారు. చరిత్రను వక్రీకరిస్తే ఎస్సీఈఆర్టీ సిలబస్ లో మార్పులు ఆపాలి. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నిధులను తగ్గించి.. నిర్వీర్యం చేసే కుట్రను మానుకోవాలని మోడీపై మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ పరిశోధక విద్యను పిలోషివు లో కోతను విరమించుకోవాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి నరసింహ. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య. చందు నాయక్. రైతు సంఘం జిల్లా నాయకులు తావు నాయక్ . జిల్లా కార్య దర్శి ఏ మల్లేశ్. ్రా జిల్లా ఉపాధ్యక్షులు ఏ జంగయ్య

మాజీ వైస్ ఎంపీపీ ఎం శ్రీమన్నారాయణ. వ్యకాస రాష్ట కమిటీ సభ్యులు వుప్ప . మండల అధ్యక్షులు డి పెద్ద య్య. రైతు సంఘం జిల్లా నాయకులు ఎం ఐలయ్య . ఆంజనేయులు. బి శ్రీశైలం. వ్యకాస జిల్లా నాయకులు యం జంగయ్య .మహేందర్. గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి వెంకటయ్య. సీఐటీయూ మండల నాయకులు ఉడుతల జంగయ్య. ఇందిరమ్మ .ఎం సురేష్ . వెంకటేశ్. ఎం సత్తయ్య. బి సత్త నారి. శ్రీశైలం .కోటయ్య. మస్కు రుపెందర్. రవీందర్. తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాలు నూతన కమిషనర్‌గా బి. సత్యనారాయణ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16):తుర్కయంజాలు మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా బి.సత్యనారాయణ రెడ్డి శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు.తుర్కయంజాలు కమీషనర్ గా చేసిన శ్రీకాంత్ రామగుండం కార్పొరేషన్ కి బదిలీ కాగా నూతన కమీషనర్ సత్యనారాయణ రెడ్డి నియామకం అనంతరం పల్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.2023-2024 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా సిబ్బంది ఇంటిపన్ను, వ్యాపార లైసెన్స్ లపై ప్రత్యేక శ్రద్ధ నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన కార్యాలయ సిబ్బంది పై చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపాలిటీ అభివృాఎద్ధిని,స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నాతాధికారులు,స్థానిక ప్రజల సమిష్టి కృాఎషితో ముందుకెళ్తామని కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మల్లికార్జున్,సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి చేరిన ఎంఎంసిబిఆర్ఎస్ కార్పొరేటర్లు

**మాజీ శాసనసభ్యులు కిచ్చేన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో చేరిక**



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 16); మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో మీర్ పేట్ కార్పోరేటర్లు జిల్లెల్ల అరుణ ప్రభాకర్ రెడ్డి, పిడుగు ప్రమీల యాదగిరి భారత రాష్ట్ర సమితికి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అభివృద్ధి పనుల కోసం కే ఎల్ ఆర్ నాయకత్వంపై నమ్మకంతో హస్తం గూటికి చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్‌పార్టీలో చేరిన ఆడపడుచులకు తగిన గౌరవం గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదిత్య హృదయం పుస్తక ఆవిష్కరణ

★మహిళా జాతిని గౌరవించే సాంప్రదాయం మనది

★తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 16); శ్రీ ఆదిత్య హృదయ పుస్తకాన్ని ఆవిష్కరించి,మహిళా జాతిని గౌరవించే సాంప్రదాయం మనది అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై అన్నారు. మీర్ పేట్ ప్రశాంతి హిల్స్‌ని ద్వారకామయి సాయిబాబా పీఠంలో కొలువుదీరిన సాయిబాబాను దర్శించుకున్న అనంతరం శ్రీ ఆదిత్య హృదయ పుస్తక ఆవిష్కరణ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు... స్వామీజీ ,డాక్టర్ పార్థసారధి, రచించిన పుస్తకాన్ని తాను ఆవిష్కరించడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. డాక్టర్ పార్థసారథి కరోనా సమయంలో ఎంతోమందికి వైద్య సేవలు అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అదేవిధంగా స్వామీజీ, ఆధ్యాత్మిక జీవితాన్ని గడుపుతూ ప్రజలలో హిందూ ధర్మాన్ని నెలకొల్పేందుకు తన వంతు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సామిడి గోపాల్ రెడ్డి కాలని వాసులు మహిళలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాణావత్ చందు చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో యువకులకు సన్మానం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 16) : తెలంగాణ ప్రభుత్వంలో ఇటీ వల ప్రభుత్వం ఉద్యోగాలు సాదించిన గడ్డమీది తాండా గ్రామ పంచాయతీలోని ఆర్లకుంటతాండాకు చెందిన పలువురు యువకులను బాణావత్ చందు చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో శుక్రవారం ట్రస్టు చైర్మెన్ డాక్టర్ భీమ్‌లాల్ ఘనంగా సన్మానించారు. కానిస్టేబుల్‌గా ఉదోగం సాధించిన యువకులు ఏఆర్ కానిస్టేబుల్ గా బాణావత్ కుమార్ తండ్రి సక్రియ నాయక్, బానవత్ గోపి తండ్రి సకృ నాయక్, టిఎస్ఎస్‌పి కానిస్టేబుల్ గా నేనావత్ శీను తండ్రి డాక్య నాయక్, బాణావత్ గోపి తండ్రి సక్రియ నాయక్, గురుకులలో పిడి గా ఉద్యోగం పొందిన నేనావత్ గణేష్ తండ్రి డాక్య నాయక్, బాణావత్ చంద్రు నాయక్ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ బాణావత్ భీమ్‌లాల్ నాయక్ యువకులను అభినందించి, తనవంతు సహకారంగా తన ట్రస్టు ఆద్వరలో యువకులను, వారి తల్లి తండ్రులను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే తన వంతు సహాయంగా, యువకుల ప్రతిభను ప్రోత్సహించలనే సదుదేశంతో ఒక్కొక్కరికి 3000 రూపాయలు బహుమతిగా అందజేయం ఇవ్వడం జరిగింది. అలాగే తన తండ్రి కీర్తి శేషులు చంద్రు నాయక్ పేరు మీద 6గ్యారంటీలకు సంబందించి పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఈశ్వర్ నాయక్, బి దాస్య నాయక్, బి రాములు నాయక్, బాణావత్ భీమ్లాల్ నాయక్, ఆర్ చక్రి నాయక్, బి తిరుపతి నాయక్, ఎన్ పంతుల నాయక్, ఎన్ హేమ్లా నాయక్, బి శ్రీ రామ్ నాయక్, నేనావత్ కృష్ణ నాయక్, పి శ్రీకాంత్ నాయక్, రామ్ కుమార్ నాయక్, బి రమేష్ నాయక్, ఎన్ మహేష్ నాయక్, బి శ్రీను నాయక్ తదితరులు పాల్గోన్నారు.

## బిఎంసి నూతన కమిషనర్‌ను కలిసిన దావూద్ ఖాన్ గూడా బాధితులు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 16); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన జి. రఘు ను దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ రెండు దళిత భూ పోరాట బాధితులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట బాధితులు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్, కర్రే సురేష్, పుట్టగాళ్ల ఆండాలు, రోడ్డ అంజమ్మ, బిక్ష పద్మ, క ర్రే లక్ష్మమ్మ, పుట్టగాళ్ల చిట్టి, గుడ్ల రాములు, మహేందర్ రొడ్డ సత్తయ్య కర్రే యాదయ్య శంకరయ్య రొడ్డ సుధాకర్ పుట్టగాళ్ల ప్రసాదు జంగయ్య రొడ్డ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతర గోడ పత్రికను ఆవిష్కరించిన ఎంపీడీవో



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 16) : ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవ వేడుకల (జాతర) పోస్టర్‌ను ఎంపిటీసీలు చీరాల రమేష్, కావలి శ్రీనివాస్‌లతో కలిసి ఎంపీడీవో బాల శంకర్ గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 22 నుండి 26 వరకు అత్యంత వైభవంగా జరిగే ఈ వేడుకలకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, గ్రామస్థులు కందాల శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ జానీ పాష, మాజీ సర్పంచ్‌లు సుంకరి పాండరీ, అనంగళ్ల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

మాడ్గుల, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 16): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం కల్లుగీతకు వెళ్ళి మాదాసు యాదయ్య గౌడ్ అనే గీతాకార్మికుడు ప్రమాదవశాత్తు తాటిపై నుండి కిందపడి తీవ్రగాయాలకు గురైనట్లు బిజెపి మండల ఉపాధ్యక్షులు మాదాసు వెంకటయ్య గౌడ్ తెలిపారు. ఈ ప్రమాదంలో యాదయ్య గౌడ్ కాలు విరిగినట్లు ఆయన తెలిపారు. గాయపడిన గీతాకార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# మాటాల్లో పెట్టి...బురిడితో నగదు ఉడాయింపు

**● కెనరా బ్యాంకులో మహిళ నుంచి డబ్బులు చోరి చేసిన దుండగులు ● బ్యాంకులో నగదు డ్రా చేసిన మహిళను బురిడీ కొట్టించి సొమ్ముతో పరారైన కేటుగాళ్లు ● ఇంటికెళ్ళాక జరిగిన మోసాన్ని గుర్తించిన సదరు మహిళ ● వికారాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**



వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి16): మరో కొత్త రకం మోసం వెలుగులోకి వచ్చింది. ఈసారి ఏకంగా బ్యాంకులో క్యాష్ విత్ డ్రా చేస్తున్న మహిళను బురిడీ కొట్టించి సొమ్ముతో ఉడాయించారు. దుండుగులు. తాజాగా గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఘటన అందరినీ అవాక్కయ్యేలా చేసింది. జిల్లా కేంద్రంలోని కెనరా బ్యాంకులో దుండగులు డబ్బుల చోరీకి పాల్పడ్డారు. మాటల్లో పెట్టి సొమ్ముతో ఉడాయించారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన చంద్రకళ అనే మహిళ తన బంగారాన్ని కెనరా బ్యాంకులో తాకట్టు పెట్టింది. ఇందుకు గానూ రూ.93,000 అప్పు తీసుకున్నారు. తీసుకున్న డబ్బులను బ్యాంకులోనే లెక్కిస్తుండగా గుర్తు తెలియని దుండగులు గమనించారు. మాటల్లో పెట్టి దగ్గరికొచ్చిన ఇద్దరు వ్యక్తులు.బ్యాంకులో డబ్బులు ఇచ్చే వారు దొంగ నోట్లు ఇస్తున్నారని మహిళను నమ్మబలికారు. నకిలీ నోట్లు ఉన్నాయని, వచ్చిన వాటిలో అలాంటివి చూద్దామంటూ మహిళ దగ్గర కూర్చున్న యువకులు.. నోట్లను లెక్కించే క్రమంలో మీన వేషాలు వేశారు. కేటుగాళ్ళ మాటలు నిజమని నమ్మిన మహిళ.. బ్యాంకులో నుంచి తీసుకున్న డబ్బులు లెక్కిస్తున్నట్లు నటించి దుండగులు డబ్బులు కాజేశారు. దొంగ నోట్లను పరిశీలిస్తామంటూ మహిళ వద్ద డబ్బులు తీసుకుని చాకచక్యంగా అక్కడి నుంచి ఉడాయించారు. సదరు మహిళ కన్నుగప్పి రూ.29,500 కాజేశారు. ఇది గమనించని మహిళ ఇంటికెళ్ళి లెక్కించగా, రూ.29,500 తక్కువగా వచ్చినట్లు గుర్తించింది. దీంతో లబోదిబోమంటూ తిరిగి బ్యాంక్ వచ్చింది మహిళ. అయితే తామేమీ చేయలేమని బ్యాంక్ సిబ్బంది చేతులెత్తేశారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది బాధిత మహిళ. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్**



వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 16): రైతు వ్యవసాయ కార్మిక కర్షక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్ డిమాండ్ చేశారు. బిజెపి అవలంబిస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా శుక్రవారం గ్రామీణ భారత్ బంద్ నిర్వహించారు. నరేంద్ర మోడీ మతోన్మాద ప్రభుత్వం కార్మిక వ్యవసాయ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా మారుస్తూ తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ సభ ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం గ్రామీణ భారత్ బంద్ వికారాబాద్ ఆర్డిఓ కార్యాలయం నుండి ఎమ్మార్పీ చౌరస్తా,మార్కెట్ కార్యాలయం వరకు సాగింది. భారీ ర్యాలీ డప్పు వాహిద్యాలతో మోడీ ఖబర్దార్ కార్మిక వ్యతిరేకి రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేకి ద్రోహి మోడీ అంటూ పెద్ద నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. అనంతరం మార్కెట్ యార్డులో సభ సిఐటియూ జిల్లా అధ్యక్షులు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ అధ్యక్షతన సభా జరిగింది. ఈ సందర్భంగా మహి పాల్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు బి. కృష్ణయ్య ఏఐటియూసి జిల్లా అధ్యక్షు లు ఇందూరుపాటి గోపాల్ రెడ్డి, రైతు సంఘం నాయకులు అనంతయ్యలు మాట్లాడుతూ... నరేంద్ర మోడీ 10 సంవత్సరాల నుండి దేశంలో రైతన్న కార్మిక వర్గాన్ని వ్యవసాయ కూలీల పేదల పై ఎన్నడూ లేని రీతిలో నిత్యఅవసరాల ధరల మీద ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తా ఉన్నారు. దాంట్లో భాగంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కార్మిక చట్టాలు 29 నుండి 4 లేబర్ కోడ్లుగా మారుస్తూ దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనాలు ఇవ్వకుండా, ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించకుండా రైతన్న మీద కూడా పన్నుల మీద పన్నులు విధిస్తూ వాళ్లకు గిట్టుబాటు ధరలు కల్పించవద్దు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించవద్దు. ఎవరు కూడా తమ హక్కుల కోసం పోరాటం చేయొద్దు అంటూ రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిన నరేంద్ర మోడీ ఖబర్దార్ అంటూ ఢిల్లీలో జరుగుతున్న కార్మిక రైతాంగానికి మద్దతుగా దేశవ్యాప్తంగా గ్రామీణ బందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మోడీ ప్రభుత్వం పేదల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం పెద్దలకు అంబానికి అదానికి పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తుందని ధ్వజమెత్తారు వేలకోట్లు రుణాలు మాఫీ చేశారు.రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని చెప్పారు.ఈ కార్యక్రమంలో రైతులు,అంగన్వాడీలు, ఆశలు, మున్సిపల్ ఉద్యోగులు, 104, ఐకెపి, గ్రామపంచాయతీ, ఐద్వా మహిళా సంఘం, గిరిజన సంఘం, విద్యార్థి సంఘం, నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, అనసూయ, రేణుక, అనిత, అక్బర్, శ్రీనివాస్,భారతి కూలీలు తదితరులు కార్మిక వర్గం పాల్గొన్నారు.



# కార్మిక సమస్యలు పరిష్కరించాలి

**● కనీస వేతనం అమలు పరచాలి**
**● బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్లకు వత్తాసు పలుకుతుంది**
**● అఖిలపక్ష సమ్మె విజయవంతం**

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పారిశ్రామికవేత్తలకు కర్మాగారాలను కట్టబెడుతున్న బిజెపి ప్రభుత్వంపై వ్యతిరేకంగా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం తాండూరు మండల పరిధిలోని సీసీఐ కర్మగారం ముందు ఎంప్లాయ్ యూనియన్ అధ్యక్షుల బాలకిషన్, కాంటాక్ట్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కూర శంకర్ లింగం, ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సంకల్పంతో బిజెపి ప్రభుత్వం వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులకు సరైన జీతాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోని కేంద్ర ప్రభుత్వంపై, ఉద్యమం చేయడానికి మేము సిద్ధమేనని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి పారిశ్రామికవేత్తలకు కంపెనీలను ధారధత్వం చేస్తే ఊరుకోమని పేర్కొన్నారు,అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల సాలి చాలని జీతాలతో జీవితం వెలవెలుస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో,చిప్ప రాజు, ఎండి మూలాన, శంషాబాద్ శేఖర్, జట్టూర్ శేఖర్, జంగయ్య అంజిలప్ప, ఇస్మాయిల్ కార్మికులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**● కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్**



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16):విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆర్బిఎస్కే ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు మాత్రలు అందించారు. ఈ సందర్భంగా దేవి కిషన్ మాట్లాడుతూ... విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కే సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సమీక్షా సమావేశం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 16): శుక్రవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్, దాదాపూర్ కాంప్లెక్స్ పరిధిలో ని పాఠశాలల ఉపాధ్యాయులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు కనీస సామార్థ్యాలు, చదవడం,భాష నైపుణ్యాలు, పెంపొందించాలని, విద్యార్థుల హాజరు పెంచాలని,విద్యార్థులకు రుచి కరమైన మధ్యాహ్నభోజనం అందించని, టీ ఎల్ఎంతో భోదించాలని ప్రతి పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిచి, విద్యార్థుల ప్రగతి పై సమీక్ష చేయాలనీ ఎండిఏం ను మెనూ ప్రకారం వేయించాలని బడి బయటి విద్యార్థులను బడిలో చేర్పించాలన్నారు. అన్ని మండల్ నోడల్ ఆఫీసర్ వెంకట్ సార్, కిష్టాపూర్ కాంప్లెక్స్ పాఠశాలప్రధానోపాధ్యాయులు హెచ్ యం లాల్యా నాయక్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ సమావేశానికి కిష్టాపూర్, దాదాపూర్,కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, కిష్టాపూర్ కాంప్లెక్స్ సీ ఆర్ పీ రెడ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై గుర్తు తెలియని దుండగుల దాడి



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): ఓ మహిళపై దాడి జరిగిన ఘటన దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని ప్రధాన రహదారి దగ్గర కట్ట మైసమ్మ గుడి వెనకాల శుక్రవారం నిర్వహించారు. కుల్కచర్ల కు చెందిన ఓ మహిళపై గుర్తుతెలియని దుండ గులు కర్రలతో దాడిచేయగా ఆమె తలకు తీవ్రగాయమైంది. గ్రామస్థులు స్థానిక పంచా యతీ కార్యదర్శి రాములుకి సమాచా రం ఇవ్వగా ఆయన వెంటన్ స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్థుల సహకారంతో అంబులెన్స్ 108 కి సమాచారం ఇచ్చి దగ్గరుండి 108 లో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తన మానవత్వం చాటుకున్నాడు.

# హామీ ప్రకారం మెగా డిఎస్సీ వెంటనే ప్రకటించాలి

**● శేరి రాంరెడ్డి**



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 16): ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని దోమ బిజెపి మండల అధ్యక్షుడు శేరి.రాంరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించకుండా జాప్యం చేస్తుందన్నారు. దీంతో చాలామంది నిరుద్యోగులు గందరగోళానికి గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం నిరుద్యోగుల గురించి పట్టించుకోకుండా ఆశలు రేపడం సరైంది కాదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం త్వరగా మెగా డీఎస్సీ ప్రకటించకుంటే నిరుద్యోగులతో కలిసి పోరాటం చేస్తామన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి

- గాంధీభవన్‌లో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దీపా దాస్ మున్షీ
- అసెంబ్లీ సీఎం ఛాంబర్‌లో వెల్‌కం సునీతమ్మ అంటూ ఆప్యాయంగా పలకరించిన సీఎం రేవంత్ రెడ్డి
- హ్యాట్రిక్ జడ్పీ చైర్ పర్సన్‌గా రాష్ట్రంలో మీది రికార్డు అంటూ అభినందించిన రేవంత్ రెడ్డి
- భార్య, కుమారుడి వెంట గాంధీభవన్‌కి వెళ్లి కాంగ్రెస్ కండువా కప్పుకోని ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి


సీఎం రేవంత్ రెడ్డి పట్నం ప్యామిలీ.


కాంగ్రెస్‌లో చేరిన సునీతారెడ్డి.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి/రంగారెడ్డి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి16):** వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతకు ముందు పట్నం సునీతారెడ్డి, కొడుకు రినీష్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేంధర్ రెడ్డి తమ అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం గాంధీ భవన్‌కు భారీ ర్యాలీగా వెళ్లారు. అక్కడ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీ పట్నం సునీతారెడ్డి, పట్నం రినీష్ రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి పట్నం ఫ్యామిలీని వెంటబెట్టుకొని అసెంబ్లీకి తీసుకెళ్లారు. కాంగ్రెస్ పార్టీలోకి వెల్‌కం.. హ్యాట్రిక్ జడ్పి చైర్‌పర్సన్ సునితమ్మా అంటూ సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం చాంబర్ లో సునీతారెడ్డి, మహేంధర్ రెడ్డి, రినీష్ రెడ్డితో ప్రత్యేకంగా భేటి అయ్యారు. మహేంధర్ అన్నా.. మీరు కూడా పార్టీలో చేరి ఉంటే బాగుండేది అని సీఎం అన్నారు. అక్కడే ఉన్న రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పట్నం మహేంధర్ రెడ్డి దంపతులను ఆప్యాయంగా పలకరిం చారు. సునీతారెడ్డి మూడు సార్లు వరుసగా జడ్పి చైర్ పర్సన్ కావడం ఉమ్మడి రాష్ట్రంలోనే ఒక రికార్డు అని కొనియాడారు.

**★ఇంటిదగ్గర కోలాహలం....**

ఉదయం నుంచి హైదరాబాద్ లోని మహేంధర్ రెడ్డి ఇంటి దగ్గర కార్యకర్తలు, అభిమానుకు, నాయకులతో కోలాహలం నెలకొంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి నాయకులు తరలి వచ్చారు. గాంధీ భవన్ లోను ఇదే కోలాహలం కనిపించింది. అయితే తన అనుచరులు ఎవరు కూడా పార్టీలో కలవలేదు. త్వరలో నియోజకవర్గాల ఎమ్మెల్యేల సమక్షంలో పార్టీలో చేర్చుకోవాలని పార్టీ పెద్దలు నిర్ణయించడంతో మిగితా నాయకులెవరు చేరలేదు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయ్ వీర్ రెడ్డి, కాల్వ సుజాత, వనం లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## వికారాబాద్ డీఎస్పీగా సి.అంజయ్య



వికారాబాద్,మేజర్న్యూస్(ఫిబ్రవరి16): వికారాబాద్ డీఎస్పీగా సి.అంజయ్య శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.ఇది వరకు వికారాబాద్ డీఎస్పీగా పనిచేసిన నర్సింలు బదిలీపై డిజిపి కార్యాలయానికి వెళ్లిన విషయం తెలిసిందే.

### శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో

# ఘనంగా రథసప్తమి ఉత్సవాలు



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి ఆలయం నందు రథసప్తమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సేవల సందర్భంగా స్వామి వారి సప్త వాహన సేవలు జరిపారు. శుక్రవారం ఉ:7.30 సూర్యప్రభ వాహనం, ఉ:9.00 హనుమంత వాహనం, ఉ:10.30 ముత్యాల పందిరి వాహనం, ఉ:11.00 గరుడ వాహనం, మ:3.00 గజవాహనం, సా:4.00 సింహా వాహనం, సా:5.00 చంద్రప్రభ వాహనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పట్టణ పుర ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ ధర్మకర్త ఎన్ పద్మనాభం, ఇఓ టి. నరేందర్ తెలిపారు.



## అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

● పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలో ఘటన



అనుమానస్పద స్థితిలో మృతిచెందిన వృద్ధురాలు నర్సమ్మ.

పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): అనుమానాస్పద స్థితిలో ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శుక్రవారం పరిగి పోలిస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పరిగి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... గడిసింగా పూర్ గ్రామానికి చెందిన హరిజన్ నర్సమ్మ (65) ఒంటరిగా నివసిస్తూ ఉండేదని 6 సంవత్స రాల క్రితం భర్త చనిపోయాడని ఆమెకు పిల్లలు కూడా లేరని తెలిపారు. నర్సమ్మ పేరుమీద 2 ఎకరాల 28 గుంటల భూమి ఉందని ఆ భూమీ విషయంలో వారి దాయాదులతో గొడవ జరిగేదని శుక్రవారం నర్సమ్మ చనిపోయిన విషయం తెలుసుకుని వచ్చి చూస్తే నర్సమ్మ మృతదేహం పై గాయాలు ఉన్నట్లు గుర్తించానని , తన పెద్దమ్మ మృతి పై అనుమానం ఉందని పరిగి పోలీస్ స్టేషన్ లో మృతురాలి చెల్లెలి కొడుకు బూర్లు వెంకటయ్య ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.



మృతి దేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై సంతోష్ కుమార్

## జడ్పీ చైర్మన్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వెంకటేష్ నాయక్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 16):రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. చౌదరిగూడ గ్రామం ఓయూ కాలనీకి చెందిన మండల బిఆర్ఎస్ నాయకులు ధరావత్ వెంకటేష్ నాయక్ తోపాటు ధరావత్ రవి నాయక్, గుగులోత్ ప్రశాంత్ నాయక్ లు చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్ట ఆంజనేయులు గౌడ్, వార్డు సభ్యుడు ఆర్ భోజ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసులాది నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రతాప్ సింగారం గ్రామంలో సుధీర్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగతంలో రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ చేసిందేమీ లేదని, ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోయాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలడుగు సందీప్ రెడ్డి, సిద్ధగొని నరసింహ, రాజు గౌడ్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘట్‌కేసర్ నూతన తహసిల్దార్ రజనీని సన్మానించిన వేముల సంజీవ గౌడ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 16):ఘట్‌కేసర్ నూతన తహసిల్దార్ డిఎస్ రజనీని ఉమ్మడి మండల టిటిడిపి అధ్యక్షులు, ఘనపూర్ మాజీ సర్పంచ్ వేముల సంజీవ గౌడ్ శుక్రవారం కలిశారు. ఘట్‌కేసర్ తాసిల్దార్ కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో రజినినీ కలిసి శాలువాతో సన్మానించారు. ఆమెతో పాటుగా డిప్యూటీ తహసిల్దార్ సందీప్ కుమార్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టీటీడీపీ ఉపాధ్యక్షులు సామల జగన్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకు లు బొట్టు సూరి, పాటి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## సాయిరాం నగర్ కాలనీలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన నాయకులు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 16):మండలంలోని చౌదరిగూడ గ్రామం సాయిరాం నగర్ కాలనీలో జడ్పీ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ఆ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, వార్డు సభ్యుడు ఆర్. భోజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసులాది నర్సింగ్ ముదిరాజ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలడుగు సందీప్ రెడ్డి, దామోదర్ రెడ్డి, దావీద్ రెడ్డి, ధరావత్ వెంకటేష్ నాయక్, సిద్ధగొని నరసింహ, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బొంరాస్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): బొంరాస్ పేట, చౌదర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు సమీక్షా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులకు కనీస సామర్థ్యాలు, చదవడం, భాష నైపుణ్యాలు, పెంపొందించాలని, విద్యార్థుల హాజరు పెంచాలని, విద్యార్థులకు రుచి కరమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. టీఎల్ఎంతో భోదన, ప్రతి పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌తో విద్యార్థుల ప్రగతి పై సమీక్ష చేయాలన్నారు. ఎండీఎంను మెనూ ప్రకారం వేయిస్తూ బడి బయటి విద్యార్థులను బడిలో చేర్పించాలని మండల నోడల్ అధికారి ఎన్.హ రిలాల్ పేర్కొన్నారు. సమావేశంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సీఆర్పీ సోమ్లా నాయక్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిపల్లి తహశీల్దార్‌గా నర్సింహ్మా రెడ్డి భాద్యతలు



షామిర్ పేట,మేజర్ న్యూస్( ఫిబ్రవరి,16): మూడు చింతల పల్లి మండలం నూతన తహశీల్దార్‌గా వి.నర్సిహ్మా రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గురువారం వెలువడిన ఉత్తర్వులలో భాగంగా జిల్లా ఉన్నాధికారులు ఎంసి పల్లి కి పోస్టింగ్ ఇస్తు ఆదేశాలు జారీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ప్రభుత్వ భూములను సమన్వయం తో పని చేసి కాపాడుతామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన నూతన తహశీల్దార్ ను మండల రెవెన్యూ కార్యాలయం లో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గుర్రం బస్వారెడ్డి,యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు కటికెల వైద్య నాథ్,మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మర్యాల వీరేశం,రెవెన్యూ సిబ్బంది తో పాటు వివిధ శాఖల అధికారులు ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అనంతపద్మనాభ స్వామి పల్లకి సేవలో పాల్గొన్న చైర్ పర్సన్ మంజుల రమేష్ దంపతులు

వికారాబాద్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 16): రథసప్తమి సందర్భంగా శుక్రవారం అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో ముత్యాల పందిరి పల్లకి సేవలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం బుగ్గ రామేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్ పర్సన్ దంపతులు... అక్కడే సూర్య భగవానుడిని దర్శించుకుని భగవద్గీత పారాయణంలో పాల్గొన్నారు.



# మోడీ నియంతృత్వ పోకడలు మానుకోవాలని - జిల్లా అధ్యక్షులు సామేల్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): మోడీ నియంతృాఎత్వ పోకడలు మానుకోవాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్ పేర్కొన్నారు. శుక్రవారం రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ కు ఆయన హాజరై మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలపై తీవ్ర వారాలను మోవుతున్నారు అన్నారు. నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించడంలో వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న వాగ్దానాన్ని గాలికి వదిలేశారు. రైతాంగం కోరుతున్న కనీస మద్దతు ధరకు చట్టబద్రత కల్పించడంలో హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి 200 రోజులు పని కల్పించేలా ఉపాధి హామీ చట్టాన్ని నీరు గారు సోస్తుందని తెలిపారు. అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని లేకపోతే దేశవ్యాప్తంగా పోరాటం ఉధృాఎతం చేసి బిజెపి ప్రభుత్వం మెడలు ఓంచుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జంగయ్య. రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటేష్. జిల్లా నాయకులు ఆనంద్ . జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు నూతన గంటి పురుషోత్తం. మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చెనమోని శంకర్. అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు బాలమణి. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చరణ్. ౖా జిల్లా నాయకులు జెగన్. మున్సిపల్ కన్వీనర్ ఎల్లేశ మండల కన్వీనర్ బుగ్గరాములు. మండల కార్య దర్శి అధ్యక్షులు శ్రీకాంత్. వంశీ మండల నాయకులు మల్లెల దశరథ. మీరబాయ్. వెంకటేష్. మండల నాయకులు తరంగ్. సాయ్యాఫ్. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు. ౖా గణేష్. గణేష్. మత్స్య కార్మిక సంఘం మండల నాయకులు, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు, డివైఎఫ్ఐ నాయకులు, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు, మండల నాయకులు, గ్రామపంచాయతీ వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పాలనకు సంపూర్ణ సహకారం

## ఎంపీపీ కొప్పు సుకన్య బాష



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 16): స్పెషలాఫీసర్ల పరిపాలనలో సంపూర్ణ సహకారం ఉంటుందని యాచారం ఎంపీపీ కుప్పు సుకన్య భాష అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల అధికారులు ఎంపీడీవో నరేందర్ రెడ్డి. తాసిల్దార్ అయ్యప్ప కు ఎంపీపీ కార్యాలయంలో శాలువా తో సన్మానించి. యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాషతో పాటు వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి. ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్. అరవింద్ నాయక్.. శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం అనంతరం మండల అధికారులతో మండల అభివృాఎద్ధి పైన సమీక్ష నిర్వహించారు. యాచారంలో నిరుపేద రైతులు. గ్రామపంచాయతీల సమస్యలు పరిష్కారం కోసం కృాఎషి చేయాలని ప్రజా ప్రతినిధులు సూచించారు. అభివృాఎద్ధి కార్యక్రమాలపై మా సహకారం తప్పకుండా ఉంటుందని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారిమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి కృషి కౌన్సిలర్ శివకుమార్‌గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 16): వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ,కౌన్సిలర్ ఎరుకల శివకుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల 4వ వార్డులో 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ... వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజ సమస్యలు ఉంటే మాదృష్టికి తీసుకురావాలని వాటి తంవరాగానే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటరాం, ఏఈ భార్గవ్‌రెడ్డి ,సర్దార్ పటేల్ యూత్ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు....

## కాంగ్రెస్ మండల పార్టీ ప్రెసిడెంట్ మానయ్య



మొయినాబాద్ మేజర్ న్యూస్... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృాఎత్వంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటిసారి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు గ్రామాల అభివృాఎద్ధికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మానేయ అన్నారు శుక్రవారం అయిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి నిరుపేదల అభివృాఎద్ధికి పెద్దపీట వేస్తూ బడుగు బలహీనవర్గాలకు ఇళ్ల స్థలాలు వ్యవసాయ భూములు ఇచ్చిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు మొయినాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం 2.10 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేసిందన్నారు అజీజ్ నగర్ రూ 10 లక్షలు నాగిరెడ్డి గూడ రూ 10 లక్షలు బాకారం రూ 10 లక్షలు అమ్మడాపూర్ రూ 10 లక్షలు మూర్తుజగూడ రూ 5 లక్షలు మొయినాబాద్ రూ 10 లక్షలు సురంగల్ రూ 5 లక్షలు శ్రీరామ్నగర్ రూ 5 లక్షలు వెంకటాపూర్ రూ 5 లక్షలు కేతిరెడ్డిపల్లి రూ 5 లక్షలు నక్కలపల్లి రూ 5 లక్షలు తోల్కట్ట రు 5 లక్షలు అప్పారెడ్డి గూడ రూ 10 లక్షలు కనకమామిడి రూ 5 లక్షలు పెద్ద మంగళారం రూ 20 లక్షలు ఎంకేపల్లి రూ 5 లక్షలు హిమాయత్ నగర్ రూ 10 లక్షలు చిలుకూరు 15 లక్షలు అప్పోజిగూడ రూ 10 లక్షలు చందానగర్ రూ 10 లక్షలు మోత్కుపల్లి రూ 5 లక్షలు చిన్న మంగళారం రు 25 లక్షలు ఎలుక కూడా రూ. 5 లక్షలు మేడిపల్లి రూ 5 లక్షల చొప్పున నిధులు మంజూరు అయ్యాయి అన్నారు ఆయా గ్రామాల్లో వెంటనే సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు త్వరలోనే అండర్ డ్రైనేజీ మరికొన్ని గ్రామాల్లో సిసి రోడ్లు ఇతర పనులు సంబంధించిన నిధులు రానున్నాయన్నారు

# మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌కు మెమొంటోఇచ్చి సత్కరించిన జస్మత్ పటేల్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నగరానికి విచ్చేసిన శుభ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిలను లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ ఆర్.కె. జైన్‌లుకల్సి గోమాత మెమోంటోను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించేందుకు తగిన చొరవ తీసుకోవాలని వారు కోరారు.

# జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా వాణి రెడ్డి బాధ్యతలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి16):జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ గా అల్లూరి వాణి రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు పనిచేసిన కమిషనర్ ఎన్ వసంత ఆమనగల్ ప్రాంతానికి బదిలీ కాగా, ఆమె స్థానంలో వాణి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంకమిషనర్ వాణి రెడ్డి మాట్లాడుతూ. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజా ప్రతినిధులు,నాయకులు, ప్రజలు మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# చెరువులు నిండు కుండాలా ఉంటేనే భూగర్భ జలం

★ చెరువులు ధ్వంసమైతే భవిష్యత్ తరాలకు ముప్పు ★ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16); బీ ఎం సీ, ఎం ఎం సీ కార్పొరేషన్ల లోన్న వివిధ చెరువులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కె ఎల్ ఆర్ పరిశీలించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోన్ ఉన్న గొలుసుకట్టు చెరువులను శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బడంగ్ పేట్, మీర్పేట్ కార్పొరేషన్లల్లో చెరువులు, కుంటలను కాంగ్రెస్ నేతలతో కలిసి ఆక్రమణలు, సుందరీకరణ పేరుతో జరుగుతున్న కబ్జాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. చెరువుల పరిశీలనకు రానున్నారని చెప్పారు. గతంలో ఏ విధంగా తటాకాలు ఉన్నాయో అదే విధంగా రీస్టోర్ చేసేలా చర్యలు తీసుకుంటామని కేఎల్ఆర్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బడంగ్ పేట్, మీర్పేట్ కార్పొరేషన్ల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల విందుగా చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 16) : మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని చుక్కాపూర్ గ్రామాలలో శుక్రవారం చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవము కన్నుల విందుగా నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా ఆయా దేవాలయాలను పచ్చని తోరణాలు, రంగురంగుల పూలతో శోభాయ మానంగా అలంకరించారు. అనంతరం బ్రాహ్మణులు రామశంకర శర్మ, వెంకటేశ్వర శర్మ, ఆంజనేయ శర్మ, మహేష్ శర్మల మంత్రోచ్ఛరణల మధ్యన శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం కన్నుల విందువుగా నిర్వహించారు. చుక్కాపూర్ గ్రామంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణాన్ని ఏమి రెడ్డి గౌరీ శ్రీనివాస్ రెడ్డిలు, తలకొండపల్లిలోని కళ్యాణోత్సవంలో ప్రకాష్, నవీన్, మల్లేష్ దంపతులు స్వామివారి కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తలకొండపల్లిలో బండి పాండు దంపతులు అన్నదాన కార్యక్రాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కిష్టమ్మ సాయిలు, లలిత జ్యోతయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు రంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహ, రామచంద్రారెడ్డి మధుసూదన్ రెడ్డి, పర్వతాలు, నారాయణరెడ్డి, మల్లారెడ్డి, అశోక్ రెడ్డి, పెంటారెడ్డి, పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు

**-మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై పత్రిక ప్రకటనలకే పరిమితమైన అధికారుల చర్యలు.**

**- అనుమతులు లేని నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న వైఖరిలో జాడలేని అధికారుల చర్యలు , మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి.**

**-అక్రమ నిర్మాణాలపై తూ తూ మంత్రంగా నోటీసులతో చేతులు ఎత్తేస్తున్న అధికారులు.**

**- రాతక్రి రాత న్రిర్మాణాల కొనసాగింపు, తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న హెచ్ఎండిఏ, మున్సిపల్, అధికారులు.**



తుర్కయంజాలు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన, ప్రభుత్వ స్థలాలు, పార్కు స్థలాలు కబ్జా పెట్టిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ప్రతి ఒక్కరు తప్పనిసరి నిర్మాణాలకు కావాల్సిన అనుమతులు పొందాలని తెలిపిన తుర్కయంజాలు మున్సిపల్ అధికారుల చర్యలు కేవలం పత్రిక ప్రకటనలకే పరిమితమయ్యాయని అధికారులపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న కే బి సైనిక్ స్కూల్ యాజమాన్యం భవనం పై అంతస్తులో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ స్థాయిలో అక్రమ నిర్మాణాలు జరువుతున్న, సంబంధిత అధికారులకు సమాచారం వచ్చిన అధికారులు మాత్రం చర్యలు తీసుకునే పాపాన పోలేదు అని స్థానికులు అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు.అదే విధంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారులు నిరంతరం రాకపోకలు కొనసాగించే సాగర్ రహదారికి ఇరువైపులా ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల కళ్ళేదుటే అనేక భారీ కమర్షియల్ నిర్మాణాలు చేపట్టిన, అటు హెచ్ఎండిఏ అధికారులు కానీ, ఇటు మున్సిపల్ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా అందిన కాడికి దోచుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని, మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని , కిందిస్థాయి టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నతాధికారులకు అక్రమాలపై సరైన నివేదిక ఇవ్వడంలో కూడా టౌన్ ప్లానింగ్ సిబ్బంది చేతివాటం ఉందన్నట్టుగా స్థానికుల్లో విమర్శలు గుప్పుమంటున్నాయి.మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ 7వ వార్డు బ్రాహ్మణ పల్లి రోడ్డులో ఎలాంటి కమర్శియల్ అనుమతులు లేకుండా భారీగా అక్రమ నిర్మాణం చేపట్టిన కానీ,19వ వార్డు కే బి సైనిక్ స్కూల్ యాజమాన్యం నిర్మించే అక్రమ నిర్మాణంలో అధికారుల చేతివాటం భారీగా ఉన్నట్టు పల్ విమర్శలు వినిపించడంలో ఆంతర్యామేమి లేదనే అనొచ్చని పలువురు స్థానికుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి .గతంలో అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ప్రభుత్వ నోటీసు బోర్డులను ఏర్పాటు చేసి కూల్చివేతలు జరిపారు.అనంతరం రాతక్రి రాత యదవిదిగా నిర్మాణదారులు తమకు అడ్డెవరన్నట్టు నిర్మాణాలు కొనసాగిస్తున్న అధికారులు మాత్రం తమకేమి పట్టదన్నట్టుగా వ్యవహరించడం విడ్డురంగా ఉందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై, పార్కుల కబ్జాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఘట్ కేసర్ రైతు సేవా సహకార సంఘం 4వ వార్షికోత్సవం సందర్భంగా చైర్మన్ రాంరెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన నాలుగు సంవత్సరాలలో చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. డైరక్టర్లు లక్ష్మారెడ్డి, లక్షమ్మ, పోచిరెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, మహేందర్ నాయక్, యూబిఐ మేనేజర్ వివేక్, ఎండి.కరుణాకర్, మేనేజర్ జయప్రకాశ్, సిబ్బంది పాల్గొన్నారు.
ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 16):

## కీసర రెవెన్యూ డివిసనల్ అధికారిగా... వెంకట ఉపేందర్ రెడ్డి



కీసర ఆర్డీవోగా నియమితులైన వెంకట ఉపేందర్ రెడ్డి.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి,16):మేడ్చల్ జిల్లాలోని కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) గా కె.వెంకట ఉపేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈనెల 13న, బద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం ఈవోగా విధులు నిర్వహిస్తున్న రమాదేవిని కీసర ఆర్డీవోగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన ప్రభుత్వం శుక్రవారం ఆమె బదిలీని నిలపుదల చేసి, రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఆర్డీవోగా నియమితులైన వెంకట ఉపేందర్ రెడ్డిని కీసర ఆర్డీవోగా నియమించింది. ఆయన గతంలో కీసర తహశీల్దార్ గా విధులు నిర్వహించారు.

## బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ : రఘురాం రాథోడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి16): బంజారాల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ అని సేవలాల్ సేన రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు రఘురాం రాథోడ్ అన్నారు.శుక్రవారం ఎబివిపి ఆధ్వర్యంలో మహేశ్వరం ఆదర్శ పాఠశాలలో సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి వేడుకలలో పాల్గొన్ని రఘురాం రాథోడ్ మాట్లాడుతూ..సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి శుభాకాంక్షలు బంజారాల ఆరాధ్య దైవమని , హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడు సేవాచైతన్యభిలాషి బంజారాలను విధ్యార్జణ వైపు ప్రోత్సహించి బంజారాల ఆత్మగౌరవాన్ని తట్టిలేపి ఆత్మరక్షణకు మించిన ధర్మంలేదంటూ ప్రత్యర్థులపై విజయం సాధించేలా ధైర్యాన్ని నూరిపోసిన ధీషాలి బంజారా జాతిలో వికసించిన కాంతిపుంజం సద్గురు సేవాలాల్ మహరాజ్ అని సెవలాల్ సేన రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు రఘురాం రాథోడ్ అన్నారు.తన బోధనలు రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించాడు. అందులో ముఖ్యంగా బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. అందుకే సంత్ సేవాలాల్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శమూర్తిగా నిలిచారు. సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి, జాతి జాగృతి కోసం ఎంతో హితబోధ చేశాడు. తన జాతి వారిని బ్రిటిష్ వారి నుంచి, ముస్లిం వారి నుంచి కాపాడిన ఘనుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భీంలాల్ నాయక్, ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిందు,బిజేవైఎం జిల్లా కార్యదర్శి మునావత్ దేవేందర్ నాయక్, మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ వాసు,మహేశ్వరం పట్టననగర కార్యదర్శి రఘు, రాజేష్ ,స్వామి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### ★నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర కార్యాలయం ముందు ధర్నా

కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16):

ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని యూనియన్ అధ్యక్షుడు నర్సింహ,ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్న డిమాండ్ చేశారు నేషనల్ హెల్త్ మిషన్ స్కీములో దాదాపు 17 వేల మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిన వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్నారని గత చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరందరినీ వెంటనే పర్మనెంట్ చేయాలని శుక్రవారం ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో కోఠి లోని కమిషనర్ కార్యాలయం ముందు వంద మంది కార్మికులతో మహాధర్నను నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ, రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరిని గవర్నమెంట్ రెగ్యులరైజ్ చేయాలని, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు విడుదల చేసిన 510 జీవో ద్వారా వీరికి తీవ్ర నష్టం జరిగిందని, చట్ట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం ఈ సిబ్బందికి అమలు చేయాల్సి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్ హెచ్ ఎం స్కీములో పనిచేస్తున్న డాక్టర్లను ఏ మాదిరిగా రెగ్యులరైజ్ చేశారని, అదే మాదిరిగా మిగతా ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరిని కూడా క్రమబద్ధీకరించాలని లేనిపక్షంలో రాబోవురోజులు సమ్మె పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తదుపరి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐఏఎస్ ఆర్ వి కర్ణన్ రామ రాజేష్ ఖన్నా ఇచ్చారు. ఇట్టి ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాల సుబ్రమణ్యం, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సిద్దిపేట రాజేశ్వరి రెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్లు దుర్గా , ఎల్ స్వప్న, సరికొండ సురేష్ గౌడ్,మధు, హన్మంత్, శిరీష, వసుంధర,అశ్విని, నీరజ,లక్ష్మి, విజయ, కేతన్., డిప్యూటీ సెక్రటరీ బాపు యాదవ్, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్, మురళి, సుమన్, ఉప్పలయ్య , స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ సంపత్ కుమార్, ఓ.సందీప్ కుమార్, నరసింహ, ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ రవీందర్ ,డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ కుమార్, పృధ్వి' అనూష,లలిత,సురేష్, పావని,సునీత, అనిత, సాగర్, శ్రీమణి, జైపాల్, లలిత, లోకేష్, ఉమా,సరస్వతి, జ్యోతి, రవీందర్,ఆయుష్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్, సావిత్రి,అజ్మత్, జోగలక్ష్మి ఎమ్మె ఎల్ హెచ్ పి డాక్టర్స్, సెకండ్ ఏఎన్ఎంలు, కాంటి జెంట్ వర్కర్లు, సపోర్టింగ్ స్టాఫ్, టిబి వింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సి సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్షకు హాజరైన ఏయూ ఎన్‌సిసి క్యాడేట్లు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 16):మండలంలోని వెంకటాపూర్ గ్రామం అనురాగ్ యూనివర్సిటీ కి చెందిన 30 మంది ఎన్ సీసీ క్యాడెట్లు సి సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్షకు హాజరయ్యారు.మూడు సంవత్సరాల శిక్షణను పూర్తి చేసుకున్న సందర్భంగా సికింద్రాబాద్ లోని బైసన్ గ్రౌండ్ లో నిర్వహించిన ఈ పరీక్షను ఈ సిఓ మేడమ్ గ్రూప్ కెప్టెన్ వర్షా గోఖలే, వింగ్ కమాండర్ డిఎస్ఎన్ మూర్తి, కో కాకినాడ ఎయిర్ ఎన్‌సిసి యూనిట్‌తో కలిసి పూర్తి చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్ సీసీ క్యాడేట్లను సిటిఓ డాక్టర్ చెన్నకేశ మల్లేష అభినందించారు.

